## ఓం శ్రీ గురుబ్యోనమః

## శ్రీ శ్రీ శ్రీ బృహద్వాశిష్ఠ గురుపరంపర

కం|| పరుడు బృహద్వాశిష్ఠుడు → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ వశిష్ఠ భగవానులు.

కరుణలరగ బ్రహ్మవిద్య గరిపెను రవికిన్ → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ సూర్య భగవానులు.

వరయాజ్ఞ వల్కిముని కా → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ యాజ్ఞ వల్కి మహర్షి.

దరమొగ నతడు దెల్పె తద్గతి ఖాదర్

కం|| శ్రీ రవిని యాజ్ఞ వల్కియు

చేరియు ఘనసేవ జేసి చిరకాలంబు

నేరిచి నట్టి సువిద్యను

శ్రీరాముని మామకిచ్చే శ్రీఘ్రమే ఖాదర్ → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు.

కం|| మదిలేని జనకునింగని

మదిలో నుప్పొంగి శుకుడు మఱి మఱి వేడ → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ శుకయోగీంద్రుల వారు.

మది మెచ్చి భోధ జేసెను

సదమల మతి సద్గుణాఢ్య సద్గురు ఖాదర్

కం|| శుక యోగి పాదపద్మము

ల కలుషమతి మదిని నిల్పియలసాంధీపుం → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ సాందీపు మహర్షి.

డ క లంక పదవిగాంచెను

సకలమునకు ప్రభుడ నీవె సద్గురు ఖాదర్

కం|| పరుడగు సాందీపుని కడ

కరిగియు కృష్టుండు తత్వ మరసియు దానిన్ → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ కృష్ట పరమాత్మ.

సిరికెరుగ జేసె నంతట → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ రుక్మిణీ అమ్మవారు.

పరమ గుణోపేత సేత ప్రభుడగు ఖాదర్

కంll శ్రీధరుని రమణిచేతను

శ్రీధరుడను శిష్యవరుడు చెలువందగ. దా → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ శ్రీధర స్వాములవారు

బాదలు లేని సుమార్గము ( మంచు కొండ మస్తాన్ )

సాధనమున గాంచె ముక్తసంగుడ ఖాదర్

కంll శ్రీ మంచు కొండ మస్తా

న్నామంబున బిలుచుచుండు రా శ్రీధరునిన్

నీయమున మంచుకొండను

కామాదుల ద్రుంచి ముక్తిగాంచెను ఖాదర్

కంll ఆ గురుదేవుని కరుణను

బాగుగ గాలాబు గురుడు బడసిన భోధన్ → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ గాలాభ్ షాఖాద్రి

జాగును సేయక నిచ్చెను

వేగమె శ్రీ నాసరయ్యకు వేడిన ఖాదర్ → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ నాసరు భగవాన్

కంll నాసరు దేవుని గొలచియు

బాసురముగ సుందరమ్మ బడసిన బోదన్ → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ సుందరమ్మ

యాసించిన సంసిద్ధికి → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ మోధీన్ షాఖాద్రి

గాసిని మాన్పియును నిచ్చె కరుణను ఖాదర్ ( చంద్రయోగి )

కంll వేదియగునట్టి మోదీన్

పాదములను గొలచి శుద్ధ పరమును గాంచెన్ బద్వేలిపుర అదృష్ట దేవత

బాదను విడచి హుసేనయ్య → జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ షేక్ హుసేన్ బ్రహ్మానంద స్వాముల వారు

వేధన సహితాంధకార విదళిత ఖాదర్

కంll శ్రీకర బద్వేల్ పురమున → ఆకాశదీప బిరుదాంకితులు ముని సింహము

ప్రాకటముగ వెలసియచల పరిపూర్ణుండా

షేకు హుసేన్ దాసునికిన్ → శ్రీ శ్రీ శ్రీ జగద్గురువు షేక్ ఖాదర్ మస్తాన్ స్వాములవారు .

జోక తో పుత్రుపైన శుద్ధుడ ఖాదర్. → శ్రీ శ్రీ శ్రీ జగద్గురువు సుబ్బదాసు యోగీంద్రుల వారు

శ్రీ శ్రీ శ్రీ జగద్గురువు కేశవానంద యోగీంద్రులవారు.